పండగ పూట పరేషన్

సాంకేతిక లోపంతో నిలిచిన రేషన్ పంపిణీ

- పదిరోజులు కావొస్తుండటంతో కార్డుదారుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



పంపిణీకి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం

భద్రాచలంటౌన్: పండుగ నెలలో రేషన్ అందక కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ నెల ఒకటి నుంచి డీలర్లు రేషన్ పంపిణీని ప్రారంభించేవారు. కానీ నెల ప్రారంభమై పది రోజులైన సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్త డంతో జిల్లాలో ఇప్పటి వరకు రేషన్ పంపిణీ ప్రారంభం కాలేదు. రేషన్ షాపుల్లో నిల్వలు ఉన్నప్పటికీ కార్డుదారులు షాపునకు వచ్చినా చేసేదేమీ లేదని సాంకేతిక కారణాలను డీలర్లు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ మరో నాలుగు రోజులు ఉండటంతో పండగపూట పస్తులుండే పరిస్థితి ఏర్పాడుతుందేమోనని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పౌర సరఫరాల సంస్థ అధికారులు జిల్లాలోని షాపుల్లో రేషన్ నిల్వ చేశారు. సమస్య పరిష్కారం అయితే వెంటనే రేషన్ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టిన్నట్లు అధికారులు చెబుతున్నారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన పంపిణీ..

పౌర సరఫరాల సంస్థకు సంబంధించిన ఎన్ఐసీ(నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్)లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రేషన్ పంపిణీ నిలిచిపోయింది. సంక్రాంతిలోపే ఈ సమస్యను పరిష్కరించి రేషన్ పంపిణీ ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టిన్నట్లు తెలుస్తోంది. కానీ సమస్య ఎప్పటికీ పరిష్కారం అవుతుందో అధికారులలో సైతం స్పష్టత లేదు. పండుగ దగ్గర పడుతుండడంతో షాపులకు వినియోగదారుల తాకిడి పెరిగింది. దీంతో వారికి ప్రతీ రోజు సమాధానం చెప్పలేక డీలర్లు షాపుల ముందు సమస్యను వివరిస్తూ బోర్డులను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో రేషన్ కోసం వచ్చిన వినియోగదారులు అసహనంతో వెనుతిరిగి వెళ్లాల్సి వస్తుంది.

ఏజన్సీలో రేషన్ బియ్యమే ఆధారం..

జిల్లాలోని ఏజన్సీ మండలాల గ్రామాల్లోని ప్రజలు చాలా మంది ప్రధానంగా రేషన్ బియ్యంపై ఆధారపడివుంటారు. పట్టణ, గ్రామాలలో ప్రతీ రోజు కూలీ పనులు చేసుకునే వారు సైతం నెల ప్రారంభంలో రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తారు. ఇలాంటి వారు నెల ప్రారంభమై పదిరోజు కావస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించి రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య మా పరిధిలో లేదు..



జిల్లాలో రేషన్ పంపిణీ విషయంలో సమస్య మా పరిధిలో లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఐసీ సర్వర్‌లో ఇబ్బందుల కారణంగా రేషన్ పంపిణీ నిలిచింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు మాకు తెలియదు. ఒకటి, రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని సమాచారం.

– బి. చంద్ర ప్రకాష్, డీఎస్‌ఓ, భద్రాద్రి కొత్తగూడెం

భద్రాచలం అభివృద్ధికి కలిసి నడవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భద్రాచలం: భద్రాచలం అభివృద్ధికి ఆదివాసీలందరూ కలిసి నడవాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంను మేజర్ గ్రామపంచాయతీగా ఉంచుతూ ఎన్నికలు జరపాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐటీడీఏ ఎదుట దీక్షలను మంగళవారం సందర్శించి తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘ నాయకులు పొదెం వీరయ్య వినతిపత్రంను అందచేశారు. అనంతరం పొదెం వీరయ్య మాట్లాడుతూ.... మేజర్ గ్రామపంచాయతీగా కొనసాగించాలని, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను ప్రస్తావిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు సోందె వీరయ్య, కుంజా ధర్మా, పాయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పొదెం వీరయ్య అందజేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రవికుమార్, సరెళ్ల నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సీఈ బిచ్చన్న

మణుగూరుటౌన్: విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో టీఎస్‌పీఈయూ–1535 నూతనసంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్థ బాగుంటేనే వాటిలో పనిచేసే ఉద్యోగులు బాగుంటారన్నారు. అదే విధంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ హెచ్–48 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. నూతన సంవత్సర డైరీలను ఆవిష్కరించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ఎప్పుడు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ప్రాంతీయ అధ్యక్షుడు ప్రసాద్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకటరమణ, జి.రవి, ముత్యాలరావు, రవిచంద్ర, సునీత, జానీబేగం, జూనియర్ అంకౌంట్ ఆఫీసర్ పుల్లారావు, వంశీకృష్ణ, నాయకులు రామ్మోహనరావు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, అనిల్, కృష్ణకాంత్‌లు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యం

గుండాల: గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా కావాలని, చదువు, క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుండాల, ఆళ్లపల్లి ఎంపీపీలు ముక్తి సత్యం, కొండ్రు మంజు భార్గవి అన్నారు. అటవీ అధికారి శ్రీనివాసరావు జ్ఞాపకార్థంగా మంగళవారం గుండాల, ఆళ్లపల్లి మండలంలోని అన్ని సెక్షన్‌ల పరిధిలో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ద్వారా యువల అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్సై రాజశేఖర్, వైద్యాధికారి మనేష్‌రెడ్డి, మానాల ఉపేందర్, ఎఫ్ఆర్‌ఓలు మురళి, నాగేశ్వరావు, దీపిక, బాలీజీ, జాహెరా, సుక్కి, హనుమంతు, శాంతి, సుధాకర్, వెంకన్న, చంద్రయ్య, సర్పంచ్‌లు కోరం సీతారాములు, రాంమూర్తి, ముత్యమాచారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అన్యాయం



పాదయాత్ర చేస్తున్న విశారదన్ మహారాజ్

దుమ్ముగూడెం: రాష్ట్రంలో ఉన్న గోదావరి నది పరివాహక ప్రాంతమంతా అగ్రవర్ణాల కబంధ హస్తాల్లో ఉందని దీంతో అణగారిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని బండిరేవు, ఆంధ్రకేసరి, శ్రీనగర్ కాలనీ మీదుగా మండల కేంద్రానికి స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా గ్రామాల్లో పార్టీ జెండాలు, శిలాఫలకం ఆవిష్కరించి మాట్లాడారు. పేదల రాజ్యం వస్తేనే బొగ్గు కార్మికుల సంక్షేమం సాధ్యం అవుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపన కోసమే 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, పాదయాత్ర ఇన్‌చార్జ్ లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ మధు, జిల్లా ఇన్‌చార్జ్ రాంబాబు, స్వామి, రవీందర్, చంటి, ప్రేమ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సబ్ పోస్టాఫీస్



అద్దె భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ములకలపల్లి : మండలకేంద్రంలో త్వరలో సబ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు శాఖ ఇన్‌స్పెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్, ఎంఓ శేషు తెలిపారు. పోస్టాఫీస్ ఏర్పాటు నిమిత్తం కావాల్సిన అద్దె భవనాలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీల్డ్ టెండర్ ప్రక్రియ ద్వారా భవనాన్ని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. తక్కువ అద్దె కోడ్ చేసిన భవన యజమానులతో అగ్రిమెంట్ చేసుకోనున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం



అశ్వారావుపేటరూరల్: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది



దమ్మపేటలో..



దుమ్ముగూడెంలో..

దమ్మపేట: మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నాగుపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యురాలు శోభారాణి గ్రామ పరిధిలోని వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాడే జయ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఫార్మసిస్ట్ రామకృష్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని మారాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద కేంద్రం ఆర్లగూడెం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ తొడెం తిరుపతిరావు ప్రారంభించారు. రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఈశ్వరి, రాజు, నరసింహరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోగల ఉడుములబండ గ్రామంలో మంగళవారం వినాయకపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 31 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులకు దోమ తెరల వినియోగం, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈవో రాజు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎంటీఎస్ విజయ్‌రెడ్డి, సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

రక్తదానంతో ప్రాణదానం

అశ్వారావుపేటరూరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసరమైన సమయంలో తప్పనిసరిగా రక్తదానం చేయాలని స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ వేలూరి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థాని ఫ్యాక్టరీ వద్ద మంగళవారం కెమిలాయిడ్స్, వికాస తరంగణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఏపీలోని ఏలూరు ఆశ్రమ ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో దాతల వద్ద నుంచి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సబీహ, ఫ్యాక్టరీ అసిస్టెంట్ మేనేజర్ వేణుగోపాల్, వీకేడీవీ కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, సిబ్బంది రాజు, శివ, మహేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

మణుగూరు రూరల్ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ సత్వరమే వేతనాలు చెల్లించాలని ఇఫ్టూ అనుబంధ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియాలో కొంతమంది కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లింపులో ఆలస్యం చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులు ప్రదీప్‌కుమార్, సారయ్య, కాంతారావు, శివాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న కార్మికులు

అశ్వారావుపేట: ఈ నెల 18 నుంచి జరిగే సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతి వద్ద సీఐటీయూ జెండాను మంగళవారం ఆవిష్కరించి, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేసుపాక నర్సింహారావు, మూల అప్పన్న, ఏసు, ఖాసీం, రమేష్, రాంబాబు, నందు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు



బూర్గంపాడు: సంబురాల్లో చిన్నారులు, తదితరులు

బూర్గంపాడు: వాసవీ క్లబ్ సారపాక గ్రేటర్, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సారపాకలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గులు పోటీలు, చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కంచర్ల వీరభద్రరావు, కేతేపల్లి భవాని, కార్యదర్శులు బచ్చు సతీష్, లక్ష్మీతేజ, కోశాధికారులు కేదారిశెట్టి వెంకటనాగ సోమేశ్వరరావు, సింధు, జిల్లా సహాయ కార్యదర్శులు కేతేపల్లి ప్రవీణ్, వెంకట సుబ్బారావు, వెంకట చంద్రశేఖర్, లలిత కుమారి, జ్యోతి, వెంకటనాగలక్ష్మీ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



భద్రాచలంటౌన్: ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

భద్రాచలంటౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భద్రయ్య, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

చేయూత

మణుగూరుటౌన్: గ్రేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రగ్గులు, గిఫ్ట్ ప్యాకెట్స్, తినుబండారాలు, బొమ్మలు అందించారు. సర్పంచ్ తాటి సావిత్రి, ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారిలు మాట్లాడగా ఉప సర్పంచ్ దామల్ల దయాకర్, గువ్వ రాంబాబు, సొసైటీ సభ్యులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలకు..

బూర్గంపాడు: మండలంలోని మోరంపల్లిబంజర లోని మర్రికుంట గ్రామానికి చెందిన బొర్రా మౌనిక మెదడు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆమె వైద్య సేవలకు చేయూత ట్రస్ట్ మంగళవారం రూ 5వేల ఆర్థికసాయం అందించింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కై పు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ట్రెజరరీ జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేష్, గాదె నర్సిరెడ్డి, శనగ మల్లేశ్వరరావు, హనీఫ్, గంట మస్తాన్‌బాబు, కామిరెడ్డి వెంకటరెడ్డి, మూల వెంకట్రామిరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, తాతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తేజావత్ మోహన్‌బాబు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

బూర్గంపాడు: యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో సతీష్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్‌టోర్నీని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, పాలం దివాకర్ రెడ్డి, చింతా వెంకట్రామిరెడ్డి, నాగార్జునరెడ్డి, కటుకూరి వెంకన్న, గణేష్‌రెడ్డి, యారం పున్నారెడ్డి, జాగర్లమూడి జగదీష్, దుగ్గ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

చంద్రుగొండ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ కనకం తనుజ, ఇమాం, కిరణ్, పులి సత్యం, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వినతి

ములకలపల్లి : సబ్సిడీ బియ్యాన్ని ఎత్తేడమంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమే అని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు ముదిగొండ రాంబాబు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయ డీటీ సుమితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని రద్దు చేయడం ఆహార భద్రత చట్టంతోపాటు, పేదలు జీవించే హక్కును హరించడేమనని విమర్శించారు. సంఘ మండల కార్యదర్శి మాళోతు రావూజా, కర్రి కృష్ణయ్య, మడివి చుక్కయ్య, సాంబశివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చాయిస్ ప్రశ్నలు పెంచాలి

అన్నపురెడ్డిపల్లి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో చాయిస్ ప్రశ్నలను పెంచాలని ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలను రోజు విడిచి రోజు నిర్వహించి, ఒత్తిడి తగ్గించాలని కోరారు. చరణ్, నందయ్య, రాకేష్, అఖిల్ , శివ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

పొంచి ఉన్న ప్రమాదం



మండల పరిధిలోని అచ్యుతాపురం నుంచి దిబ్బగూడేనికి వెళ్లే ప్రధాన రహదారి మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. గ్రామ సమీపంలోని చెరువు వద్దగల కల్వర్టు దగ్గర అప్రోచ్ రోడ్డు దాదాపు మూడు అడుగుల లోతు మేర కోతకు గురైంది. అసలే మలుపు, అపై అప్రోచ్ మట్టి కొట్టుకుపోయి ఉండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మలుపు వద్దే చెరువు కూడా ఉండటంతో మరింత ప్రమాదకరంగా ఉంది. అధికారులు పట్టించుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – అశ్వారావుపేటరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : రామిశెట్టి శ్రీనివాస్, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ, అశ్వారావుపేట
సెల్ నంబర్ : 83091 62728

క్లుప్తంగా

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న ఆర్డీఓ

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారిని భద్రాచలం ఆర్డీఓ రత్నాకళ్యాణి కుటుంబసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐలు లక్ష్మయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియామకాలపై విచారణ చేయాలి

భద్రాచలంటౌన్: గురుకుల జూనియర్ కళాశాలలో అక్రమ పద్ధతిలో చేపట్టిన లెక్చరర్ల ఉద్యోగ నియామకాలపై విచారణ జరిపించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం నరసింహారావు దొర అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన 42 లెక్చరర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు 52 మందిని నియమించారన్నారు. మిగత పది మంది ఉద్యోగాలను బయటకు చెప్పకుండా అధికారులు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సోంది మల్లు దొర, తెల్లం సీతారాములు, సోయం చిట్టిబాబు, తుర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలపై మౌనం ఎందుకు?

అశ్వాపురం: రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలకు సంబంధించి అన్యాయం జరుగుతున్నా కేసీఆర్ ఒక్క మాట మాట్లాడకుండా మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం ఏంటని తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో కృష్ణాజలాల సమస్యపై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం అధ్యక్షతన నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగే ఒక రోజు దీక్షను జయప్రదం చేయాలన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దక్షిణ తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు పిప్పళ్ల శ్రీనివాస్, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీ

భద్రాచలంటౌన్: భద్రాద్రి కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీలను పట్టణంలోని చర్ల రోడ్డులోని కొత్త మార్కెట్ యార్డ్‌లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

మండలస్థాయి వాలీబాల్ పోటీలు

ములకలపల్లి: మండలపరిధిలోని పాతగంగారం గ్రామంలో రేపటి గురువారం నుంచి మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎడమ రమేష్, ఇర్పా ప్రసాద్, ఇర్పా రవి, కోండ్రు రవి, రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ క్రీడాపోటీల్లో ప్రథమ బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.6,116, తృతీయ బహుమతి రూ.4,116, చతుర్థ బహుమతి రూ.2,116 ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఏటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

గుండాల: మండలంలోని టీఎస్ ఏటీఎఫ్ మండలాధ్యక్షుడిగా పూనెం ఆదినారాయణ, కార్యదర్శిగా బొల్లి అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజ కృష్ణ, ఊకె కృష్ణలు తెలిపారు. మంగళవారం స్థానిక హైస్కూల్‌లో ఏటీఎఫ్ మండల సమావేశంతో పాటు, నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కిషన్, అరెం రాందాస్, కొర్స ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, పగడయ్య, రామకృష్ణ, సునీల్, మంజుల, కల్పన, అనురాధ, రామస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వితరణ..

అశ్వాపురం: మండల పరిధిలోని ఎలకలగూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఐన కలేటి నాగేశ్వరరావు పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 50 కేజీల బియ్యం, రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వీరభద్రం, ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, గొందిగూడెం కొత్తూరు సర్పంచ్ పర్శిక సూరిబాబు, జాలె రామకృష్ణారెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.